## క్లుప్తంగా

### శ్మశానవాటికలో సదుపాయాలు

**కోటవురట్ల :** సంక్షేమం, పల్లెల అభివృద్ధికే సీఎం జగన్ కట్టుబడి ఉన్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు అన్నారు. పాములవాక శ్మశాన వాటికలో గురువారం చేతిబోరు కోయించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కనీస సదుపాయాలు కూడా కల్పించలేకపోయాయన్నారు. శ్మశాన వాటికల్లో ఎన్నో సమస్యలు ఉన్నా పట్టించుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వంలో సమస్యల పరిష్కారం దొరుకుతోందన్నారు. సర్పంచ్ డి.సత్యవతి, మాజీ ఎంపీటీసీ శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

### వైభవంగా మార్గశిర పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు

**యలమంచిలి రూరల్:** యలమంచిలి పట్టణవాసుల ఇలవేల్పు,సిరులతల్లి ధర్మవరం కనకమహాలక్ష్మి అమ్మవారికి మార్గశిర మాసం రెండో గురువారం ప్రత్యేక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టారు.వేకువజామునుంచే మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చి అభిషేకాలు, పసుపు,కుంకుమలతో పూజలు చేశారు. పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

### రాయితీపై విత్తనాల పంపిణీ



రబీ వరి విత్తనాల పంపిణీ చేస్తున్న దృశ్యం

**రాంబిల్లి:** మురకాడ ఆర్‌బీకే వద్ద గురువారం రబీ వరి విత్తనాలను ఎంపీపీ జి. శిరీషశ్రీనుబాబు , జెడ్పీటీసీ ధూళి నాగరాజు రైతులకు అందజేశారు. మిచాంగ్ తుపాను కారణంగా వరి నారుమడులు దెబ్బతిన్నాయి. దీంతో ప్రభుత్వం 80 శాతం రాయితీతో రబీ వరి విత్తనాలను అందజేస్తుంది. ఏవో సి. సుమంత, ఎంపీఈవో రామారావు పాల్గొన్నారు.

### జగనన్నతోనే పేదలకు మేలు



సచివాలయంలో ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న బొలిశెట్టి గోవిందరావు

**ఎస్.రాయవరం:** ప్రతి పేదవాడికి సక్రమంగా అందుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్ధవంతంగా అందాలంటే ఏపికి మరళా సీఎం జగనే ముఖ్యమంత్రి కావాలని వైస్ ఎంపీపీ , వైఎస్సార్ సీపి మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు అన్నారు. సచివాలయం 1 లో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే...కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. సంక్షేమ జాబితా ఫ్లెక్సీని గోవిందరావు ఆవిష్కరించారు. సర్పంచ్ భూపతి అప్పారావు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు,ఈవోపీఆర్డీ సత్యనారాయణ పాల్గొన్నారు.

### డొంకాడలో వై ఏపీ నీడ్స్ జగన్

**నక్కపల్లి:** డొంకాడలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీపీ రత్నం, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి హాజరయ్యారు. సచివాలయం వద్ద గ్రామంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీ ఆవిష్కరించారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్ కొండలరావు, ఎంపీటీసీ కో ఆప్షన్ సభ్యుడు చంద్రరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు తాతబాబు, పార్టీ నాయకులు దివాణం పాల్గొన్నారు.

**రాజుపేటలో 'వై ఏపీ నీడ్స్ జగన్' నేడు**

**కోటవురట్ల :** రాజుపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించనున్నట్టు తెలిపారు.





ఆస్పత్రిలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేస్తున్న నాయకులు



దిమిలిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



యలమంచిలిలో రక్తదాన శిబిరం



గుర్రప్ప కల్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో సుకుమారవర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

# ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

- వాడవాడలా పండగ వాతావరణం
- మండల కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు
- రక్తదాన శిబిరాలు
- వేడుకలకు తరలివచ్చిన అభిమాన జనం



పెనుగొల్లు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ తదితరులు



కైలాసపట్నంలో కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు



ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి,వైస్ ఛైర్మన్‌లు నాగేశ్వరావు, గుప్తా, కౌన్సిలర్లు



నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహం ముందు కేక్ కట్‌చేస్తున్న కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ



కొరుప్రోలు క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కుమారుడు



ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అభిమానులు

**నక్కపల్లి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. నక్కపల్లిలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిశీలకుడు వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. అభయ ఆంజనేయస్వామి ఆలయంలో జగనన్న పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నక్కపల్లి ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, పీఏసీఎస్ అధ్యక్షుడు పాడగట్ల పాపారావు, ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, నిట్ట గోవిందు, సర్పంచ్‌లు జయరత్నకుమారి, సాదిరెడ్డి శ్రీను, తళ్ల భార్గవ్, కొండలరావు, సన్యాసిరావు, సురేష్‌వర్మ, స్టూడెంట్ విభాగం జిల్లా అధ్యక్షుడు కొప్పిశెట్టి హరి, ఉపసర్పంచ్ వేగేశ్న చంటి పాల్గొన్నారు.

**సారిపల్లిపాలెం వద్ద రక్తదాన శిబిరం**

జగనన్న జన్మదినోత్సవం సందర్భంగా ఉపమాక శివారు సారిపల్లిపాలెం జంక్షన్‌లో మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శీరం నర్సింహమూర్తితో పాటు మరో 20 మంది అభిమానులు, కార్యకర్తలు రక్త దానం చేశారు. అనకాపల్లి ఏరియా ఆస్పత్రి వైద్య బృందంతో ఈ శిబిరం నిర్వహించారు, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంచిపెట్టారు. ఎంపీటీసీలు చంద్రరావు, సర్పంచ్‌లు నర్సింహమూర్తి, ముసలయ్య, సింహాచలం బోర్డు సభ్యురాలు శేషారత్నం, మాజీ ఎంపీపీ బాబ్జి, బీసీ సెల్ నాయకుడు గొర్ల బాబూరావు పాల్గొన్నారు.

**అందరి సంక్షేమమే జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం**

**పాయకరావుపేట :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అందరి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాలకు చిక్కాల రామారావు హాజరయ్యారు. పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, పంచాయతీ ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. పాండురంగ దేవస్థానంలో జగన్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, రాష్ట్ర మత్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పీఏసీఎస్ చైర్మన్లు రాజేష్ ఖన్నా, కె.కె.ఆర్.ఎస్‌లత, పార్టీ మండల అధ్యక్షురాలు శ్రీదేవి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి యజ్జల అన్నవరం , సర్పంచ్‌లు కోటేశ్వరరావు, బాబ్జి, రామారావు, దివాణం, గెడ్డమూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు నరేష్, శేఖర్, పల్లేల లక్ష్మణ్ పాల్గొన్నారు.

**రాంబిల్లి:** మండలంలో సీఎం వై.ఎస్ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. రాంబిల్లిలో ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ కేక్ కట్ చేశారు. దిమిలిలో సర్పంచ్ చిలుకు, ఉపసర్పంచ్ మురళీకృష్ణ కేక్ కట్ చేశారు. 98 క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

**ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**

**యలమంచిలి :** యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నాగేశ్వరావు, అత్రైపు గుప్తా కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ కొండలరావుతో కలసి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచారు. యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో బాలింతలు, వృద్ధులు,రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు,షేక్ సయ్యిద్ బీబీ, పిళ్లా త్రినాథ్, సంతోష్ పాల్గొన్నారు.

**ఎస్.రాయవరం :** సంక్షేమ సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరిన్ని పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని వెస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. పెనుగొల్లు, సర్వసిద్ధి పీహెచ్‌సీల్లో రోగులకు పండ్లు పంచారు. ఎంపీపీ లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, అనకాపల్లి జిల్లా పార్టీ కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు అప్పారావు, శ్రీరాములు,పాపారావు, ఎంపీటీసీలు సూరిబాబు, బైపా శ్రీనివాసరావు, ఎస్.రాయవరం పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొజ్జన్న పాల్గొన్నారు. కొరుప్రోలు గ్రామంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు క్యాంపు కార్యాలయం వద్ద సీఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కుమారుడు సాయికార్తికేయ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. పార్టీ నాయకులు నూకునాయుడు, మణిరాజు, సీతారామరాజు, రామరాజు, సర్పంచ్‌లు శ్రీనుబాబు, మైలపల్లి శ్రీను పాల్గొన్నారు.

**కోటవురట్ల:** సీఎం జగన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, సర్పంచులు అనిల్‌కుమార్, శివ కుమార్,గోపాలకృష్ణ, వరహాలబాబు, కోసూరు అప్పారావు, ఎంపీటీసీలు పెట్ల రాంబాబు, వంగలపూడి రాంబాబు, ఉప సర్పంచ్ రాధాకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కైలాసపట్నంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో వేడుక జరిపారు. జెడ్పీటీసీ ఉమాదేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కుమారరాజా, ఎంపీటీసీ రమణ, నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, వరహాల బాబు, నానాజీ, రాంబాబు, వంతర నాగేశ్వరరావు పాల్గొన్నారు. కె.వెంకటాపురంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా జరిపారు.

**పేదల సంక్షేమమే ఊపిరిగా...**

**మునగపాక (అచ్యుతాపురం) :** పేదల సంక్షేమమే ఊపిరిగా పాలిస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. సీఎం జగన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం రాత్రి మునగపాక నందీశ్వర కల్యాణ మండపం వద్ద పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా రుణాల మాఫీతో పాటు అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తున్న ఈ సీఎం పేదల పాలిట వరం అని అన్నారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేశారు. మండల వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,జెడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ,మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అచ్చింనాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సచివాలయ జేసీఎస్ కన్వీనర్ పొలిమేర గణేశ్, ఎంపీటీసీ రాము,బొగడకుర్తి గణేశ్,వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజు పాల్గొన్నారు.

**పేదల ఆశాజ్యోతి జగనన్న : సుకుమారవర్మ**

**యలమంచిలి :** పేద ప్రజల ఆశాజ్యోతి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ అన్నారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని పట్టణంలో గుర్రప్ప కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని ఆయన గురువారం ఉదయం మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్, యలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు యర్రయ్యదొరతో కలసి ప్రారంభించారు. భారీ కేక్‌ను కట్ చేసి పంచారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని, యువత ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు. యలమంచిలి రూరల్ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, కొడిగుడ్డు రమణ పాల్గొన్నారు.

**అచ్యుతాపురం:** సీఎం జగన్ జన్మదినం సందర్భంగా అచ్యుతాపురం పార్టీ కార్యాలయంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. హరిపాలెంలో ఎం.సూర్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నరేంద్రపురలో వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.



పాండురంగ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న చిక్కాల రామారావు, నాయకులు



సర్వమత ప్రార్థనలు చేస్తున్న మతాధిపతులు



జగనన్న చిత్రపటానికి ఉపాధ్యాయుల క్షీరాభిషేకం



రాంబిల్లిలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



సారిపల్లిపాలెం వద్ద రక్త దానం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి

## సీఎంకు బర్త్ డే విషెస్





విశాఖ విమానాశ్రయంలో సీఎం జగన్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

## జగనన్న జన్మదినం...ప్రజలకు పర్వదినం

**పాయకరావుపేట :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. పెంటకోట గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జగనన్న జన్మదినం ప్రజలకు పర్వదినం అన్నారు. సంక్షేమ పథకాలు యథాప్రకారం కొనసాగాలంటే మనందరం మళ్లీ జగనన్ననే సీఎంగా గెలిపించుకోవాలన్నారు. ఇదే సమావేశంలో మరో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రూ.33 కోట్లు రూపాయలతో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి లబ్ధికి సంబంధించి డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు శ్రీదేవి, పెంటకోట సర్పంచ్ నాగమణి తాతాజీ పాల్గొన్నారు.



సంక్షేమ డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, బొడ్డేడ ప్రసాద్

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబులు అందజేస్తున్న బొలిశెట్టి గోవిందరావు తదితరులు



నక్కపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ

**ఎస్.రాయవరం:** పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఆరోగ్యకరంగా ఉంటూ పరిశుభ్రమైన ఆహారాన్ని అందివ్వాలని ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ కోన లోవలక్ష్మి, కాకర దేవి, బొలిశెట్టి గోవిందరావు అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ స్కూల్‌లో ప్రభుత్వం సమకూర్చి వంట పాత్రలు నిర్వాహకులకు అందజేశారు. 8వ తరగతి విద్యార్థులకు వచ్చిన ట్యాబులను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు, హెచ్‌ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

**నక్కపల్లి:** జగనన్న ప్రభుత్వం విద్య, వైద్యరంగాలకే పెద్దపీట వేస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ అన్నారు. గురువారం ఆమె నక్కపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంపీపీ రత్నం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఎంపీడీవో శ్రీనివాసరావు, హెచ్‌ఎంలు రాణి లలిత, నూకరాజు పాల్గొన్నారు.

## బొగ్గు లారీ బోల్తా

**యలమంచిలి :** రేగుపాలెం సమీపంలో బుధవారం అర్ధరాత్రి బొగ్గు లారీ బొల్తాపడింది. యలమంచిలి 16వ నెంబరు జాతీయ రహదారి రేగుపాలెం వద్ద విశాఖపట్నం నుండి తూర్పుగోదావరి జిల్లా కేశవరం బొగ్గులోడుతో వెళుతున్న లారీ రేగుపాలెం సమీపంలోకి వచ్చే సమయానికి ఆకస్మికంగా లారీ ఇరుసు విరిగిపోవడంతో పక్కనున్న పంట పొలాల్లోకి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సంఘటనపై ఎటువంటి ఫిర్యాదు తమకు అందలేదని రూరల్ ఎస్ఐ సన్నిబాబు తెలిపారు.

## పిల్లల బంగారు భవితకు మళ్లీ జగనే కావాలి..



రామచంద్రపాలెంలో సంక్షేమ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ సీతారామరాజు, నాయకులు

**కోటవురట్ల :** పిల్లలకు బంగారు భవిత కావాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు అన్నారు. రామచంద్రపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. తొలుత మా నమ్మకం నువ్వే జగన్, సంక్షేమ ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం లబ్దిదారులను కలుసుకుని సంక్షేమ లబ్దిని వివరించి జరిగిన అభివృద్ధిని వివరించారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు. నాడు-నేడు ద్వారా పిల్లల చదువుకు బంగారు బాట వేశారన్నారు. సచివాలయాల ద్వారా గ్రామ స్థాయిలోనే అన్ని పథకాలు అందుతున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, సర్పంచ్ కె.పరదేశమ్మ, ఎంపీటీసీ పెట్ల రాంబాబు పాల్గొన్నారు.

## క్రీడల్లో విజేతలకు బహుమతుల పంపిణీ

**పాయకరావుపేట :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలో మూడు రోజులుగా క్రీడలు నిర్వహిస్తున్నారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన క్రీడల్లో విజేతలకు గురువారం రాత్రి నగదు బహుమతులు, మెమోంటోలను అందించారు. నియోజకవర్గంలో గల 4 మండలాల నుండి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు 20 టీమ్‌లు పోటీలు పడ్డాయి. వీరిలో విజేతలైన జట్లకు రూ. 30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు చొప్పున నగదు బహుమతులను అందించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సీనియర్ నాయకులు దేవవరపు సూర్యచక్రం, జెడ్పీటీసీ సూరిబాబు చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమతులు, మెమెంటోలను అందించారు. అదే విధంగా జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కేట్ చేసారు. అనంతరం యువత డాన్స్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ పల్లేల స్వామి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రామకృష్ణ, మత్స్యకార నాయకుడు మైలపల్లి అశోక్, అనిశెట్టి వెంకటసూరి, సత్తిబాబు, బుజ్జి, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ సుందరరావు, అర్జున్ పాల్గొన్నారు.

### దుప్పితూరులో మేలుకొలుపులు

**అచ్యుతాపురం:** అచ్యుతాపురం మండలంలోని దుప్పితూరులో గురువారం ధనుర్మాసం మేలు కొలుపులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు మాట్లాడుతూ ధనుర్మాసం రోజుల్లో ఆలయాలు విష్ణు పారాయణంతో మార్మోగుతాయని తెలిపారు.